








ప్రజాజ్యోతి

ఖమ్మం

మంగళవారం 9-4-2024 పేజీలు : 6


# నిప్పుల కొలిమిలా తెలంగాణ

◆ రెడ్ జోన్ అంచున 11 జిల్లాలు. ◆ ఖమ్మం 44.3 డిగ్రీల ఉష్ణోగ్రత ◆ హైదరాబాద్ వాతావరణ శాఖ



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ ప్రజాజ్యోతి :**
తెలంగాణ రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో టెంపరేచర్లు నమోదవుతున్నాయి. ఏప్రిల్ మొదటి వారంలోనే 44.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డవుతుండటంతో ప్రజలు అల్లాడుతున్నారు. గత సంవత్సరం ఇదే వారంతో పోలిస్తే 2, 3 డిగ్రీల ఉష్ణోగ్రత ఎక్కువగా నమోదు కావడం ప్రస్తుతం ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలో నిన్న అత్యధికంగా నల్గొండ జిల్లా నిడమనూరు, సూర్యాపేట జిల్లా శాంతినగర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గరిమెళ్ల పాడులో 44.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలో ఎండలు మండిపోతుండటం, మధ్యాహ్నం నుంచి వడగాడ్పులు వీస్తుండటంతో ప్రజలు బయటికి రావాలంటేనే జంకుతున్నారు.అత్యవసర పనులు ఉంటే తప్ప ప్రజలు మధ్యాహ్నం అడుగుబయట పెట్టడం లేదు. ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఎప్పుడూ రద్దీగా ఉండే రోడ్లు.. మధ్యాహ్నం బోసిపోయి కనిపిస్తున్నాయి.సాయంత్రమైనా వడగాడ్పుల వేడి ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. సింగరేణి ఏరియాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఓపెన్?కాస్ట్?మైన్స్‌ల్లో కార్మికులు ఉక్కపోతతో ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ఫస్ట్, సెకండ్? షిఫ్ట్? టైమింగ్స్?మార్చాలని కార్మికులు డిమాండ్?చేస్తున్నారు. రాష్ట్రంలోని చాలా గవర్నమెంట్? హాస్పిటల్స్‌లో ఏసీలు, కూలర్లు లేకపోవడంతో ప్రధానంగా గర్భిణులు, బాలింతలు అవస్థలు పడుతున్నారు.తెలంగాణలో 11 జిల్లాలు రెడ్ జోన్ అంచున ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెంలో 44.5 డిగ్రీలు, సూర్యాపేటలో 44.5, నల్గొండ 44.5, మహబూబాబాద్ 44.4, ములుగు 44.4, మంచిర్యాల 44.4, కుమ్రంభీం అసిఫాబాద్44.4, వనపర్తి 44.3, ఖమ్మం 44.3, జగిత్యాల 44.1, కరీంనగర్‌లో 44డిగ్రీల టెంపరేచర్ నమోదవుతోంది. మరో హాఫ్ డిగ్రీ, డిగ్రీ దాటితే ఈ జిల్లాలు వాతావరణ శాఖ లెక్క ప్రకారం రెడ్ జోన్ లోకి వెళ్లే ప్రమాదం ఉంది. అలాగే, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, యాదాద్రి భువనగిరి, జనగాం, జోగులాంబ గద్వాల, నిర్మల్, వరంగల్, హనుమకొండ, నాగర్ కర్నూల్, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాల్లో 43 సెల్సియస్ డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్‌లో 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా..మిగతా జిల్లాల్లో 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

# ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

**-శపథం నెగ్గించుకున్న పొంగులేటి**

**- బీఆర్ఎస్‌లో తగ్గిన జోష్**

**- ఖమ్మం బిఆర్ఎస్ లో కానరాని నాయకులు**

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజాజ్యోతి**
ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది. బిఆర్ఎస్ ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.గత ఎన్నికల్లో 10 కి కాంగ్రెస్ 8,సీపీఐ 1, బి ఆర్ ఎస్ 1 గెలుచుకున్నాయి. గత కొద్దిరోజులుగా కాంగ్రెస్?కి దగ్గరగా ఉంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం కాంగ్రెస్ గూటికి చేయడంతో ఖమ్మం జిల్లాలో ఆ పార్టీ?కి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఎన్నికల ముందు ఒక్క బిఆర్ఎస్ లీడర్?ను అసెంబ్లీ గేట్ తాకనీయనని మంత్రి పొంగులేటి చేసిన శపథం నేర వేరింది. ఓటమి తర్వాత ముఖ్య నేతలు బయటకు రావడం లేదు. జిల్లాలో అసలు బిఆర్ఎస్ పరిస్థితి ఏంటనే చర్చ నడుస్తోంది.భద్రాచలంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా తెల్లం వెంకటరావు విజయం సాధించారు. జిల్లాలో బిఆర్ఎస్ గెలిచిన ఏకైక స్థానం ఇదే. వాస్తవానికి తెల్లం వెంకటరావు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అనుచరుడు. పొంగులేటితో పాటే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరారు.


మిగతా 2లో...


# రైతులను రెచ్చగొట్టేందుకు రైతు దీక్షలు

**రైతులు, పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న**
**కాంగ్రెస్ పార్టీ : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**వైరా, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం లోనే కాలేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్నది ఆ పరిస్థితుల్లో నీటిని మొత్తం వేస్ట్ గా దిగువ ప్రాంతాలకు వదిలారు ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నీటి కొరత ఏర్పడిందని విమర్శిస్తున్నారు.రైతులను రెచ్చగొట్టేందుకు సానుభూతి పొందేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు దీక్షలు పంటలు పరిశీలన పేరుతో నటిస్తున్నారు. రైతాంగం అర్థం చేసుకోవాలి రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామని సాగర్ జలాలతో ఈ ప్రాంత చెరువులు కుంటలను నింపి త్రాగునీటి ఇబ్బందులను తొలగిస్తాం మనీ తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రం తీవ్రంగా దెబ్బ తిన్నది ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోసుకున్నారు.

నీటి సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. భదనం చేయటం ఇది ఎప్పటికీ జరగదు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, పేదల పక్షపాతి వారి సంక్షేమం కోసం ఎన్ని విధాలైనా కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడుతుంది. వేసవికాలంలో వర్షాలు పడటం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుంపిస్తున్నారు. వర్షాలు అనేవి ఎన్నికల కంటే ముందే వచ్చాయి వచ్చిన నీటిని ఆ ప్రభుత్వమే నదులు పాలు చేసింది నీటిని వృధా చేసిన అప్పటి ప్రభుత్వం రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులు రీ డిజైన్ పేరుతో లక్షల కోట్లు దోచుకొని నాణ్యత లోపంతో ప్రాజెక్టులు నిర్మించారని విమర్శించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో లోపం లేకపోతే స్టోరేజీ ఉన్న నీటిని ఎందుకు నదులు పాలు చేశారని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి ఎన్ని కుప్పిగంతులు వేసిన రైతులు ప్రజలు నమ్మరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో... (మొదటిపేజీ తరువాయి)

ఆ తర్వాత భద్రాచలం టికెట్ విషయంలో సిట్టింగ్ ఎమ్మెల్యే పొడెం వీరయ్యకి ఇవ్వడంతో బిఆర్ఎస్?లో చేరి టికెట్ తెచ్చుకున్నారు. స్వల్ప మెజారిటీతో అనూహ్యంగా విజయం సాధించారు తెల్లం వెంకటరావు. పలితాలు తర్వాత కాంగ్రెస్ లో చేరతారని ప్రచారం జరిగినా.. అప్పట్లో తెల్లం వెంకటరావు ఆ ప్రచారాన్ని ఖండించారు.ఆ తర్వాత కొద్ది రోజులకు కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్?ను కలిశారు. భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభోత్సవం, అదే రోజు మణుగూరు కాంగ్రెస్ బహిరంగ సభలో తెల్లం వెంకటరావు పాల్గొనడంతో ఆయన కాంగ్రెస్?లో చేరడం ఖాయమని అంతా అనుకున్నారు. బిఆర్ఎస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ కాంగ్రెస్ సమావేశాలు, సభలకు హాజరవుతూ వచ్చారు. అయితే ఆదివారం సీఎం రేవంత్ సమక్షంలో మంత్రి పొంగులేటి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది కాంగ్రెస్.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుకున్నది సాధించారు అని జిల్లాలో చర్చ జరుగుతోంది. ఎన్నికల ముందు ఖమ్మం జిల్లాలో పొలిటిక్స్ కాక రేపాయి. రాష్ట్రంలోనే అధికార బిఆర్ఎస్?లో ఉంటూ తిరుగుబాటు బావుటా ఎగురవేసి.. కేసిఆర్?తోపాటు ఇతర నేతలపై విమర్శలు సంధించారు పొంగులేటి. జిల్లా వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు పెడుతూ కాక పుట్టించారు. తనకు బిఆర్ఎస్ చేసిన అవమానం, ఇబ్బందులు ప్రజల దృష్టికి తీసుకువెళ్ళారు. బిఆర్ఎస్ ప్రభుత్వంను ఓడించి.. కెసిఆర్?ను గద్దె దించడమే తన లక్ష్యం అని గట్టిగా సవాల్ చేశారు.క్రమ క్రమంగా రాష్ట్రంలో ఇతర అసంతృప్త నేతల్ని కలుపు కొని కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచన చేశారు. జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్?లు తమ పార్టీలో చేరాలని ఆహ్వానం పలికారు. చివరకు తన అభిమానులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్?లో చేరారు పొంగులేటి. ఆ తర్వాత మరి కొందరు నేతలను కాంగ్రెస్?లోకి తీసుకు వచ్చి.. కాంగ్రెస్ విజయంలో కీలకపాత్ర పోషించారు. ఖమ్మం జిల్లాలోనూ కాంగ్రెస్?కు ఊపు తీసుకు వచ్చి భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి.. పకడ్బందీ వ్యూహం, ప్రణాళికతో జిల్లాలో కాంగ్రెస్?కు తిరుగులేని విజయానికి అందించారు. ఒక విధంగా గెలిచిన ఎమ్మెల్యేలకు వేలల్లో మెజారిటీ వచ్చింది. రాష్ట్రంలో అధికారంలోకి రావడంలో ఖమ్మం జిల్లా క్రియాశీల పాత్ర పోషించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం, రెవిన్యూ మంత్రిగా పొంగులేటి, వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మలకు పదవులు ఇచ్చి జిల్లాకు సముచిత ప్రాధాన్యత కల్పించారు.బిఆర్ఎస్ ఓటమి తర్వాత ఖమ్మం జిల్లాలో ఆ పార్టీ నేతలు,కేడర్ డీలా పడ్డారు. ఓటమి తరవాత మాజీలు ఒకరిద్దరు మినహా మిగిలిన నేతలు మొహం చాటేశారు. పార్టీ తరపున ఏదైనా కార్యక్రమాలు ఇచ్చినా చేసే వారు కరువయ్యారు. పట్టుమని పదిమందితో కూడా నిరసన కార్యక్రమాలు చేయలేని స్థితిలో పడ్డారు. కేడర్?కు ధైర్యం చెప్పి.. అండగా ఉండే నేతలే లేరు. ఉన్న నేతల్లో కొందరు పార్టీ మారతారనే ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. ఉన్న ఒక్క ఎమ్మెల్యే జంప్ అయ్యారు. రానున్న రోజుల్లో ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పరిస్థితి ఏంటనే చర్చ నడుస్తోంది. కేవలం వంద రోజుల్లోనే ఇలా అయ్యింది ఏంటని.. అధికారంలో ఉన్నపుడు కేడర్?ను పట్టించుకోలేదని.. ఈ పరిస్థితికి నేతలే కారణం అని బిఆర్ఎస్ కార్యకర్తలు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద నేటితో ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్?ను ఖాళీ చేసి తన శపథం నెగ్గించుకున్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

## తెలుగు వారందరికి ఉగాది పర్వదిన శుభాకాంక్షలు ఎంపీ రవిచంద్ర



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి.
"శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం" సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంవత్సర ప్రారంభం శ్రీక్రోధి నామ ఉగాది పండుగ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు,దేశవిదేశాలలో నివసిస్తున్న తెలుగు వారందరికి ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు చెప్పారు.ఉగాది తెలుగు వారందరూ ఆనందంగా జరుపుకునే పండుగ అని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.""శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది"' పండుగ ప్రజలందరిలో మరింత శాంతి, సామరస్యాన్ని పెంపొందించగలదని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.

## సింగరేణి మండల ప్రజలకు ఉగాధి శుభాకాంక్షలు

### వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

**కారేపల్లి, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి:**
వైరా నియోజకవర్గ పరిధిలోని సింగరేణి మండల ప్రజలకు నేడు మంగళవారం క్రోధినామ సంవత్సరాది సందర్భంగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు సోమవారం మాలోత్ రాందాస్ నాయక్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలన్నారు.ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు తేవాలని,కష్టాలు,నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండుగ నాంధి కావాలని ఆకాంక్షించారు. 'షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాదితెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ,కొత్త లక్ష్యాలకు,కొత్త ఆలోచనలకు,ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు,తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాల న్నారు.ఈ క్రోధి నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు,ఆనందాలు నిండాలి' అని అభిలాషించారు.ఈ క్రోధినామ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని, పంటలు బాగా పండాలని,రైతులు బాగుండాలని,సకల వృత్తుల వారు ఆనందంగా జీవించాలని ఆయన పేర్కొన్నారు.

## ఆర్టీసీ,ప్రయాణికుల మధ్య పర్ణిక పుట్టినరోజు వేడుక

కల్లూరు ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి):ఖమ్మంపాటి పర్ణిక పుట్టినరోజు సందర్భంగా వారి తండ్రి ఖమ్మంపాటి మల్లేశ్వరరావు(సూర్య రిపోర్టర్) కల్లూరు బస్టాండులో 200 మంది ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.60 రోజులు కల్లూరు బస్టాండులో మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం తన కూతురు పుట్టిన రోజు ను ప్రయాణికుల మధ్య జరుపుకోవడం సంతోషకరంగా ఉందని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.వేసవిలో ప్రయాణికులకు మరియు ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం సంతోషకరమని అన్నారు.తన కూతురు పర్ణిక పుట్టినరోజును బస్టాండ్ లో ప్రయాణికులు అందరూ మధ్య జరుపుకుంటూ ఆర్టిసి సిబ్బందికి ఉచితంగా మజ్జిగను పంపిణీ చేయడం పట్ల కల్లూరు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.మంచి సేవా గుణం కలిగిన మల్లేశ్వరరావు వేసవిలో ప్రయాణికులందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం హర్షినియమని పలువురు ప్రయాణికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు తోపాటు వారి స్నేహితులైన ఆలకుంట నరసింహారావు, మనం రిపోర్టర్ పుల్లయ్య, అద్దంకి అనిల్, దామాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



**వైరా, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వైరా నియోజకవర్గంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వైరా మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పణితి సైదులు తల్లి చనిపోయినందున వారి కుటుంబాన్ని, ఫిషరిష్ చైర్మన్ రహీంకు ఆపరేషన్ అయినందున అతన్ని పరామర్శించి ఓదార్చారు. ఏన్కూర్ మండలంలోని కేసుపల్లి గ్రామంలో శెట్టిపల్లి వెంకటేశ్వర్లు సోదరుని కుమారుడు చనిపోయినందున వారి కుటుంబాన్ని, కాలనీ నాచారంలో మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు తండ్రి చనిపోయినందున వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. జూలూరుపాడు గ్రామంలో జరిగిన ముఖ్యనా యకుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు మాలోతు రాందాస్ నాయక్, తెల్లం వెంకట్రావ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు, బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, గోసు మధు, లేళ్ల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఠాగూర్ విద్యాసంస్థల్లో ఘనంగా ఉగాది సంబరాలు.





వైరా, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) : వైరా లో గల స్థానిక ఠాగూర్ విద్యాసంస్థల్లో ముందస్తుగా ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ క్రోధి నామ సంవత్సరంలో ఉగాది సందర్భంగా విద్యార్థులకు గత 26 సంవత్సరాల నుండి విద్యాసంస్థల నిర్వహణకు సహకరిస్తున్న పెద్దలకు, అన్ని రాజకీయ పార్టీ నాయకులకు, అన్ని వర్గాల ప్రజలకు ముందస్తుగా రంజాన్ మరియు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే కాలంలో అన్ని వర్గాల ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా, సుఖంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ ఉగాది పచ్చడి, స్వీట్లు పంచడం జరిగింది. అన్ని వర్గాల ప్రజలకి ఉగాది శుభాకాంక్షలు మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించినాయి విద్యా సంవత్సరంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ ఎస్ ఎస్. పి ఓ లింగారావు, అధ్యాపకులు మజీద్ ,వేణు ,నాగలక్ష్మి, లత, నరేంద్ర,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘ నూతన కమిటీ ఏర్పాటు



**ఖమ్మం ఏప్రిల్ 8 ప్రజాజ్యోతి** శ్రీ భావన ఋషి చైతన్య పద్మశాలి సేవా సంఘం పాండురంగా పురం మరియు 3వ డివిజన్ ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ అనుబంధ సంఘం వారి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి ఆదేశానుసారం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది .3వ డివిజన్ అధ్యక్షులుగా చిలుకోటి సుబ్బారావు , ప్రధాన కార్యదర్శి గా మోరం శ్రీనివాసరావును కుల బంధువులు ఏకాభిప్రాయంతో నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు పెండం జనార్ధన్ , బండారు శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు గుడ్ల శ్రీనివాసరావు , రిటైర్డ్ ఉద్యోగ విభాగ అధ్యక్షులు దుస్సా సత్యనారాయణ , యువజన విభాగ అధ్యక్షులు పులిపాటి సంపత్ కుమార్ , పంతంగి అశోక్ తదితరులు పాల్గొన్నారు .

# ఓటర్ల నమోదుకు ఏప్రిల్ 14 వరకు చివరి అవకాశం

**బోనకల్, ఏప్రిల్ 08, ప్రజాజ్యోతి:** ఓటర్ల జాబితా రెండో ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఇటీవల ప్రకటించిన తుది జాబితాలో మీ పేరు లేదా? జాబితాలో పేరు ఉన్నా మరో ప్రాంతానికి నివాసం మార్చారా? మీ పేరు, ఇతర వివరాలు తప్పుగా అచ్చు అయ్యాయా?.. ఇలాంటి కారణాలతో మే లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేయలేమని బాధపడుతున్నారా? అయితే అలాంటి వారి కోసం కేంద్ర ఎన్నికల సంఘం మరో అవకాశాన్ని కల్పిస్తున్నట్లు మండల తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ పత్రిక ప్రకటనలో తెలిపారు.కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6, ఇతర ప్రాంతానికి ఓటు బదిలీ, పేరు, ఫొటో, ఇతర వివరాల దిద్దుబాటు కోసం ఫారం-8 దరఖాస్తులను ఏప్రిల్ 14లోగా సమర్పిస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఓటు హక్కు లభిస్తుందని అన్నారు.

# వడగాలులతో జనం విలవిల

**ప్రజాజ్యోతి.ఏన్కూర్ – ఏప్రిల్ 8:**
ఎండలు మండిపోతున్నాయి. గత కొన్ని రోజుల నుంచి భగ్గుమంటున్న ఎండలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ఈ ఏడాది మార్చి నెల నుంచే ఎండలు మండుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మండుతున్న ఎండల మూలంగా జనం ఇళ్ళకే పరిమితం అవుతున్నారు. రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారిపోతున్నాయి. సోమవారం వీచిన వడగాలుల మూలంగా జనం విలవిలలాడిపోయారు. రోజురోజుకు ఎండలు పెరిగిపోతుం డడంతో జనం ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే మే నెలలో ఎండలు ఇంకా ఎలా ఉంటాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగులు వంకలు ఎండిపోవడంతో మూగజీవాల పరిస్థితి మరింత దయనీయంగా మారింది.

## నారాయణమ్మకి నివాళులర్పించిన కాపా సుధాకర్

**తల్లాడ, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి న్యూస్):**



తల్లాడ మండలం తెలగవరం గ్రామానికి చెందిన తూము నారాయణమ్మ సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆమె భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, దగ్గుల రఘుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, కొమ్మినేని ప్రభాకర్, లక్ష్మీనారాయణ, మోత్కూరు శ్రీనివాసరావు, భూక్య కాశోజి, గణేశు ల రవి, వారాల అజయ్ కుమార్ ఉన్నారు.

# ఇఫ్తార్ విందుకు హాజరైన తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజాజ్యోతి.**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చోటే బాబా ఇంట్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు తుమ్మల నాగేశ్వరరావు హాజరైనారు. రంజాన్ నెల ఉప వాసల పర్వ దినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇతర మైనారిటీ పెద్దలు... ముఖ్య నాయకులు పువ్వాళ్ల దుర్గ ప్రసాద్,రాయల నాగేశ్వరావు, సాదు రమేష్ రెడ్డి, మిక్కిలినేని నరేందర్,నాగండ్ల దీపక్ చౌదరి, కమతం రామకృష్ణ,ఎండి హుస్సేన్ గారు,ఎండి ఆశ్రిఫ్,కార్పొరేటర్లు కమర్తపు మురళి, బాణాల లక్ష్మణ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# క్రోధి నామ సంవత్సరంలో అంతా మంచి జరగాలి

**- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**- శీనన్న చేతుల మీదుగా ధూప దీప నివేదన అర్చక సంఘ పంచాంగం ఆవిష్కరణ - అర్చకుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ**



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజాజ్యోతి**
తెలుగువారి కొత్త ఏడాది అయిన శ్రీ క్రోధి నామ సంవత్సరంలో అంతా మంచి జరగాలని, రాష్ట్రంతో పాటు దేశం మంచి దిశగా పయనించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మంలోని ఎస్సార్ కన్వెన్షన్ లో జిల్లా ధూప, దీప నివేదన అర్చక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ క్రోధి నామ సంవత్సర నూతన పంచాంగాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. శ్రీ క్రోధి ఏడాది రౌద్రావతారంలో ఉంటుందని పండితులు చెబుతున్నారని.. చల్లగా సాగాలని, అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నానని అన్నారు.సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి.. హైదరాబాదులో అర్చకులతో సమావేశం నిర్వహించి ప్రధాన సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భగవంతుడికి, భక్తుడికి అనుసంధానకర్తగా ఉండే అర్చకులకు ఏ ఇబ్బంది రాకుండా చూసుకుంటామని అభయం ఇచ్చారు. అందరూ ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అర్చకులు మంత్రి పొంగులేటిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో..: వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, ధూప, దీప నివేదన అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ, కార్యదర్శి అన్నావజ్జుల ప్రసాద శర్మ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నం బొట్ల ఫణి కుమార శర్మ, కురుమేటి రామకృష్ణ శాస్త్రి, ఇంగువ సంగమేశ్వర శర్మ, నందుల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ



**వైరా, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):** వైరా మున్సిపాలిటీ పరిధిలో రంజాన్ పండుగ జరుపుకోలేని నిరుపేద కుటుంబాలు ఆనందోత్సవాల మధ్య రంజాన్ పండుగ జరుపుకోవాలనే లక్ష్యంతో వైరా మున్సిపాలిటీ పరిధి లోని హజ్రత్ అలి ఇబ్నే అబీ తాలిబ్ మసీదుకి సంభందించిన అల్ ఫలాహ్ యూత్ కమిటీ సభ్యుల కృషి. దాతల సహకారంతో విరాళాలు సేకరించి మున్సిపాలిటీ పరిధి లోని సుమారు 45 నిరుపేద కుటుంబాలను గుర్తించి అల్ ఫలాహ్ యూత్ కమిటీ అధ్యక్షుడు షేక్. ముహమ్మద్ రిజ్వాన్ ఆధ్వర్యంలో ఒక్కో నిరుపేద కుటుంబానికి 15 కేజీల బియ్యం, ఏడు రకాల నిత్యవసర వస్తువులతో పాటు కొంత నగదును రంజాన్ తోఫా కింద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ మీరా సాహెబ్, యూత్ కమిటీ ఉపాధ్యక్షుడు షేక్ ఖలీల్, యూత్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ రహీం ఖురేషి, సెక్రటరీ పఠాన్ యాకుబ్ జానీ, ట్రెజరరీలు షేక్ సలీం, షేక్ నయీం, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజాజ్యోతి**
తెలుగు నూతన సంవత్సరాది శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలన్నారు. ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ క్రోది న అంత శోభయమానంగ విరిజిల్లాలని ఆకాంక్షించారు.



## వైరా మున్సిపాలిటీ లో ప్రత్యేక త్రాగునీటి హెల్ప్ లైన్ కౌంటర్‌ను ప్రారంభించిన కమిషనర్ సిహెచ్ వేణు



**వైరా, ఏప్రిల్ 08 ( ప్రజాజ్యోతి):** వైరా మున్సిపాలిటీలో వేసవికాలం నేపథ్యంలో త్రాగునీటి సమస్యను అరికట్టేందుకు మున్సిపాలిటీలో ప్రత్యేక హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ వేణు తెలిపారు. సోమవారం మున్సిపాలిటీలో ప్రత్యేక త్రాగునీటి హెల్ప్ లైన్ కౌంటర్ ను ఆయన ప్రారంభించారు. హెల్ప్ లైన్ నెంబర్ 9666926606, 9705280213,8008491683 నెంబర్ లకు ఫోన్ చేయలి అన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ వేణు మాట్లాడుతు మున్సిపాలిటీలో ఏ ప్రాంతంలో అయినా త్రాగునీటి సమస్య ఏర్పడి ఉంటే ప్రజలు తక్షణమే త్రాగునీటి హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేసి సమస్యను వివరించాలని తెలిపారు. అదే విధంగా నిత్యం మున్సిపాలిటీలో త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు ఎలాంటి ఎద్దడి రాకుండా ఉండేవిధంగా ఇద్దరును ప్రత్యేకంగా నియమించడం జరిగిందని ఆ ఇద్దరు వ్యక్తులు నిత్యం వార్డులలో పర్యటిస్తూ ఉంటారని ప్రజలు నీటి సమస్యను త్రాగునీటి ఇబ్బంది కలిగిన ప్రాంతాన్ని వెంటనే మున్సిపాలిటీ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముందస్తుగా వైరా మున్సిపాలిటీలో త్రాగునీటి హెల్ప్ లైన్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు అందించేందుకు కృషి చేయటమే వైరా మున్సిపాలిటీ ధ్యేయం అని కమిషనర్ సిహెచ్ వేణు తెలిపారు.

# చిట్టచివరి ఆవాసం వరకు త్రాగునీరు అందేలా చర్యలు




ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజాజ్యోతి
త్రాగునీటి సరఫరాలో నిర్వహణ లోపాలు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆర్డబ్ల్యుఎస్, ఇర్రిగేషన్, పంచాయతీ రాజ్ అధికారులతో త్రాగునీటి సరఫరాపై, ప్రిన్సిపల్ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిట్ట చివరి ఆవాసం వరకు త్రాగునీరు అందేలా పటిష్ట కార్యాచరణ చేయాలన్నారు. పాలేరు వైరా, దుమ్ముగూడెం రిజర్వాయర్ లలో రాబోయే 3 నెలలకు సాయిపోనూ నీరు నిల్వ ఉందన్నారు. ప్రజలకు నీటిని సక్రమంగా సరఫరా చేస్తే, త్రాగునీటికై ఎటువంటి ఇబ్బందులు వుండవన్నారు. మోటార్లు అన్ని కండీషన్ లో ఉంచాలని, పైప్ లైన్ లలో ఎక్కడా లీకేజీలు లేకుండా చూడాలని ఆయన అన్నారు. ఏదేని కారణం చేత మిషన్ భగీరథ నీరు రాకపోతే, స్థానిక వనరులు ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉంచాలన్నారు. బోర్ వేల్స్, హ్యాండ్ పంప్స్ అన్ని పనిచేయు స్థితిలో ఉండాలన్నారు. రిపేర్లు వస్తే, ఏమాత్రం ఆలస్యం చేయకూడదని, వెంట వెంటనే మరమ్మతులు చేయాలని ఆయన తెలిపారు. 3 నెలలు చాలా కీలక సమయమని, ఏమాత్రం అలసత్వం వద్దని ఆయన అన్నారు. సమస్య స్థానిక అధికారులకు ముందుగా తెలుస్తుందని, సమస్య పరిష్కారం వారిచేతిలోనే ఉంటుందని ఆయన తెలిపారు. త్రాగునీరు చాలా ప్రాధాన్యమని, డబ్బుకు ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన తెలిపారు. నిర్వహణ లోపాలతోనే సమస్యలు వస్తాయని, ప్రతి మనిషికి త్రాగునీరు అందాలని ఆయన అన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు చాలా కీలకమని, గ్రామస్థాయి మౌళిక సదుపాయాలు మంచిగా ఉండాలని, అధికారులు రోజువారి పర్యవేక్షణ చేయాలని ఆయన తెలిపారు. క్షేత్ర సందర్శనలు చేయాలని, ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని అన్నారు. పాలేరుకు నాగార్జున సాగర్ నుండి 2 టీఎంసీ ల నీరు వచ్చిందని, అధికారులు కలిసికట్టుగా పనిచేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, నాగార్జున సాగర్ నుండి నీటి విడుదలకు కృతజ్ఞతలు తెలిపారు. అంచనాల మేరకు నీరు అందినట్లు ఆయన అన్నారు. నిర్వహణ లో లోపాలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన అన్నారు. సూచనల ప్రకారం చర్యలు చేపడతామని, త్రాగునీటికై జిల్లా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. అంతకుముందు ప్రిన్సిపల్ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ తో కలిసి వైరా రిజర్వాయర్ ఇంటెక్ వెల్ సందర్శించి, నీటి లభ్యతను పరిశీలించారు. రిజర్వాయర్ లో 1.164 టీఎంసీ ల నీరు అందుబాటులో ఉన్నట్లు వారు తెలిపారు. మిషన్ భగీరథ కు రోజూ 0.00313 టీఎంసీ ల నీరు అవసరం ఉండగా, రాబోయే రోజులకు త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. అనంతరం దానవాయిగూడెం చెక్ డ్యామ్ ను పరిశీలించారు. చెక్ డ్యామ్ వద్ద కావాల్సిన నీరు అందుబాటులో ఉందన్నారు. నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, జిల్లాలో త్రాగునీటి ఎద్దడి ఉండదని ఆయన తెలిపారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిషన్ భగీరథ ఇఎన్సి జి. కృపాకర్ రెడ్డి, మిషన్ భగీరథ సిఇ కె. శ్రీనివాస్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, డిపిఓ హరికిషన్, జెడ్పి సిఇఓ వినోద్, మిషన్ భగీరథ, ఇర్రిగేషన్, మునిసిపల్ ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో మంత్రి పొంగులేటి పర్యటన





ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజాజ్యోతి
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా 7వ డివిజన్ ఖానాపురంలో నూతనంగా నిర్మించిన కృష్ణుని గుడి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. అనంతరం బాలాజీనగర్ లోని అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు, కార్పొరేటర్లు మలీదు జగన్, దండా జ్యోతిరెడ్డి, పల్లెబోయిన చంద్రయ్య యాదవ్, లక్ష్మీ నారాయణ, స్వరూప, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలిపిన పొంగులేటి

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజాజ్యోతి
తెలుగువారి నూతన ఏడాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని.. ఉభయ జిల్లాలు, రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సరానికి .. సంప్రదాయబద్ధంగా స్వాగతం పలుకుదామని పేర్కొన్నారు. షడ్రుచుల ఉగాది



పచ్చడిలోని తీపి, చేదు మాదిరిగానే.. కష్టం, సుఖం అనేవి జీవితంలో సహజమని తెలిపారు. కొత్త తెలుగు సంవత్సరంలో అంతా శాంతంగా సాగాలని, ప్రజలందరికీ మంచి జరగాలని, అంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పంచాంగ శ్రవణం, ప్రత్యేక పూజలతో అందరూ ఉగాదిని ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

## సీతారామ లింకు కెనాల్ అభ్యంతరాల స్వీకరణ

ప్రజాజ్యోతి - ఏన్కూరు:ఏప్రిల్ 8



సీతారామ ఏన్కూరు లింక్ కెనాల్ భూసేకరణ అభ్యంతరాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూ సేకరణ) ఎం రాజేశ్వరి స్వీకరించారు. సోమ వారం తహసిల్దార్ కార్యాలయంలో రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసేకరణకు అభ్యంతరాలను కోరగా రైతులు ముక్తకంఠంతో వ్యతిరేకించారు. ప్రాజెక్టుకు భూమి ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. రోడ్డు పక్కన, గ్రామ సమీపం నుండి ప్రాజెక్టు వెళ్లడం వల్ల ఎంతో విలువైన భూమి పోతుందని గిరిజన రైతులు తమ గోడు వెళ్ళబుచ్చారు. సన్న చిన్న కారు గిరిజన రైతుల ఎకరం రెండు ఎకరాలు మొత్తం ప్రాజెక్టు కింద పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకుంటామని, ప్రాజెక్టు నిర్మాణానికి భూమి ఇచ్చే ప్రసక్తే లేదని అన్నారు. ప్రాణాలైనా ఇస్తాం కానీ తమ భూములు మాత్రం ఇవ్వమని అన్నారు. పాత సర్వే ప్రకారం రాజలింగాల సమీపంలో నిర్మించాలని సూచించారు. చివరకు సమావేశం ఏకాభిప్రాయానికి రాకపోవడంతో అర్ధాంతరంగా ముగిసింది. ఈ సమావేశంలో ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, సీఈ శ్రీనివాసరెడ్డి, ఈ ఈ అర్జున్, డి ఈ చంద్రశేఖర్, తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు రైతులు పాల్గొన్నారు

## నేడే ఉగాది

ప్రజాజ్యోతి. ఏన్కూర్ - ఏప్రిల్ 8



శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది పండుగను నేడు (మంగళవారం) ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు. తెలుగు వారు ప్రత్యేకంగా జరుపుకునే పండుగలలో ఉగాది పండుగ అగ్రస్థానంలో ఉంటుంది. ప్రతి ఏటా చైత్ర శుద్ధ పాడ్యమి రోజున ఈ పండుగను జరుపుకుంటారు. ఉగాది పండుగను తెలుగు సంవత్సరాది అని కూడా అంటారు. తెలుగు నూతన సంవత్సరం ఈరోజు నుంచే ప్రారంభం అవుతుంది. ఉగాది పర్వదిన సందర్భంగా మండలంలోని పలు దేవాలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. షడ్రుచుల పచ్చడి ఈ పండుగ ప్రత్యేకత. ఉగాది పండుగ రోజున సాయంత్రం గ్రామాల్లో పంచాంగ శ్రవణం వినిపించడం ఆచారంగా వస్తున్నది.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి పొంగులేటి

ప్రజాజ్యోతి. ఏన్కూర్ - ఏప్రిల్ 8



ఏన్కూర్ మండలంలోని పలు కుటుంబాలను సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. తొలుత కేసు పల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన శెట్టిపల్లి సురేష్ కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. సురేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కాలనీ నాచారంలో మృతి చెందిన ముక్తి నారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏన్కూరు, కారేపల్లి మండలాలకు చెందిన పలువురు పలు సమస్యలపై మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఏన్కూర్ సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, నాయకులు వేముల కృష్ణ ప్రసాద్, భూక్యా లాలు నాయక్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, స్వర్ణ ప్రహ్లాద రావు, గిద్ద గిరి సత్యనారాయణ, నల్లమల శివకుమార్, జెర్రిపోతుల సుందర్ రావు, దళపతి భువనేశ్వర రాజు, మాజీ సర్పంచులు బానోత్ నాగమణి, వర్షా రాంబాబు, ముక్తి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన ఇమ్మడి



**కారేపల్లి, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి:**
తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని సోమవారం జూలూరుపాడు లో సింగరేణి కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు కారేపల్లి మండలం పర్యటనకు రావాలని కోరారు.త్వరలో ఎంఎల్ఏ ఆధ్వర్యం లో ప్రోగ్రాం పెట్టుకుందామని ఆయన అన్నారు.ఎంఎల్ఏ రాందాస్ నాయక్ నాయకత్వంలో కలిసి పని చేయాలని కోరుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ దేగల ఉపేందర్.కాంగ్రెస్ మండల నాయకులు తోగార శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుల వినతి



**కారేపల్లి,ఏప్రిల్ 08, ప్రజా జ్యోతి:**
సింగరేణి మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాల ని పంచాయతీ కార్మికులు సోమవారం ఎంపీడీవో జి.సురేందర్ కు సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కే. నరేంద్ర, కొండెబోయిన నాగేశ్వరరావులు మాట్లాడుతూ సింగరేణి మండల పరిధిలో 41 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 131 మంది గ్రామపంచాయతీ కార్మికులకు గత ఎనిమిది నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వేతనాలు లేక,పండుగలు జరుపుకోక పస్తులు ఉండే పరిస్థితి దాపరించిందని అన్నారు.కొత్త ప్రభుత్వంలో నైనా తమ పరిస్థితి బాగుపడుతుంది అనుకుంటే జీతాలు రాక అదే ఆర్థికపరమైన ఇబ్బందులు పడాల్సి వస్తుందని, పండుగల వేల పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. వినతి పత్రం స్వీకరించిన ఎంపీడీవో మీ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని కార్మికులకు హామీ ఇచ్చారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఏపిడి, ఎంపీడీవో

**తల్లాడ, ఏప్రిల్ 8(ప్రజాజ్యోతిన్యూస్)** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం ఏపీడి వెంకటపతి రాజు, తల్లాడ ఎంపీడీవో చంద్రమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలకు పలు సూచనలు చేశారు. కొలతల ప్రకారం పనులు చేయాలని, అలా చేస్తే ప్రభుత్వం నిర్ణయించిన రేటు 350 వస్తాయన్నారు. కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, నీడ కోసం తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కూలీలందరూ ఉదయాన్నే వస్తే కూలి అధికంగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఏపీవో కోటయ్య, టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ, గ్రామ కార్యదర్శి పి. వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, పంచాయతి సిబ్బంది ఉన్నారు.



# దినదినాభివృద్ధి చెందుతున్న కారేపల్లి సంత

## పూర్వ వైభవ దిశగా కారేపల్లి సంత



**కారేపల్లి, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి:**
సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోని (శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ) దేవాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వారాంతపు సంత దినదినాభివృద్ధి చెందుతోంది. సుమారు అర్ధ శతాబ్దం కు పైగా ప్రారంభమైన ఈ సంత మొదట్లో బాగా నడిచేది. అప్పట్లో కారేపల్లి మండలంలోని వ్యాపారులే కాకుండా ఉభయ ఖమ్మం జిల్లా చుట్టుపక్కల మండల ,గ్రామ వ్యాపారులు ఈ సంతకు రావడంతో, సంత బాగా సాగి, ఆదాయం కూడా అధికంగానే వచ్చేది. కాగా కాలక్రమేణా రహదారి సౌకర్యాలు మెరుగుపడటం, ప్రధాన గ్రామాలలో, నగరాలలో, మండలాలలో సంతలు ఏర్పాటు చేయడంతో, ఎక్కడి వ్యాపారులు అక్కడే వ్యాపారం చేస్తుండడంతో ,వ్యాపారులు రాక కారేపల్లి సంత కాలక్రమేణా వెలవెలబోతూ తన ప్రాబల్యాన్ని కోల్పోయింది. అంతేగాక కరోనా సమయంలో సంతను పూర్తిగా మూసివేయడంతో, ఇక్కడ కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. కాగా కరోనా అనంతరం సంతను పునరుద్ధరించడంతో, మొదట్లో సాదాసీదాగా నడిచినా క్రమక్రమంగా దినదినాభివృద్ధి చెందుతూ, క్రమక్రమంగా సంత ఆదాయం కూడా పెరుగుతూ వస్తోంది. ఈ సందర్భంగా సంత నిర్వాహణ అధికారులు ఎన్. శేషయ్య, పగడాల మోహన కృష్ణ లు మాట్లాడుతూ సంతకు వచ్చే ప్రజలకు, వ్యాపారులకు మంచినీటి లాంటి మౌలిక సౌకర్యాలు కల్పించామని, ఇప్పుడిప్పుడే సంత అభివృద్ధి చెందుతూ, పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు.

# మండలంలో జోరుగా క్రికెట్ బెట్టింగ్

**- అడ్డాగా నిర్మానుష్య ప్రాంతాలు - పోలీసులు దృష్టి సారించాలని ప్రజల సూచన**

కారేపల్లి, ఏప్రిల్8, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని యువత పదివేలు ఆన్ లైన్ బెట్టింగ్ లో పెడితే లక్ష రూపాయలు సులువుగా వస్తాయనే దురాశతో కొందరు జట్టుగా తయారై జోరుగా బెట్టింగులకు పాల్పడుతున్నారని విశ్వసనీయ సమాచారం.ఐపీఎల్ క్రికెట్ ఆట మొదలైన దగ్గర నుండి సాయంత్రం కాగానే గతంలో బెట్టింగులకు అలవాటు పడిన కొందరు యువకులు గ్రామాల చివర నిర్మానుష ప్రాంతాలు,ఊరి చివర ఉన్న ఇండ్లను తమకు అనుకూలంగా ఉంటుందని ఎంచుకొని క్రికెట్ మ్యాచ్ ప్రారంభం కాగానే టీవీ, సెల్ ఫోన్లను ఏర్పాటు చేసుకొని ఈ బెట్టింగ్ దందాలలో పాల్గొంటున్నారు.తాజాగా మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్,మండల కేంద్రమైన కారేపల్లి, పేరుపల్లి,మాదారం, భాగ్యనగర్ తండా,సూర్య తండా గ్రామాలలో ఐపీఎల్ మ్యాచ్ ఉన్న రోజు సాయంత్రం కాగానే ఈ బెట్టింగులకు పాల్పడి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు.

బెట్టింగ్ లో పాల్గొని యువకులు కొందరు తాము నష్టపోతూనే మళ్లీ మళ్లీ వస్తాయనే ఆశతో ఈ దందాలో పాల్గొంటూ చివరకు అప్పులపాలై కొందరు యువకులు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వెళుతున్నారు.ఇప్పటికైనా పోలీసులు చొరవ చూపి బెట్టింగ్ దందాలను అరికట్టాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ప్రజల చూపు మోడీ వైపు, మళ్లీ వచ్చేది బిజెపి ప్రభుత్వంమే, తాండ్ర వినోద్ రావు

## ఖమ్మం జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

ఎర్రుపాలెం, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి:
ప్రజలకు ముందుగా ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలు ఆయురారోగ్యాలతోటి, పాడిపంటలతోటి తులతూగాలని కోరుకున్నారు. కేంద్రంలో మరోసారి మోడీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందుతాయని ఖమ్మం భాజపా పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు తెలిపారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మురికి కాలువలు, సీసీ రోడ్లు, వీధిలైట్లు, శ్మశానవాటికలు నిర్మాణం చేసింది బిజెపి ప్రభుత్వమే, దాన్ని గత రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఘనతగా చెప్పుకున్నాయని అన్నారు. కేంద్రంలో మూడో సారి మోడీ ప్రభుత్వం రావాలంటే కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. అనంతరం ఉపాధి హామీ కూలీలను కలుసుకొని వారి సమస్యలు అడిగి తెలుసుకుని, వారికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉపాధి హామీ పథకాలు అందుతున్నాయో వివరాలు తీసుకున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం అభ్యర్థిగా తనని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ పథకాలు త్వరగా చేరువయ్యేలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ గారు మాట్లాడుతూ పేద ప్రజల కొరకు నరేంద్రమోదీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, ఎన్ ఆర్ ఈ జీ సీ పథకం కింద రైతులు పండ్ల తోటలు పెట్టుకోవడానికి, పశువుల కొట్టాలు నిర్మించుకోవడానికి ఇలాంటి అనేక రకాలైన పథకాలు రైతుల కోసం అమలుచేశారని తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేస్తామని మోసం చేశాయనీ, దానికి భిన్నంగా నరేంద్ర మోదీ చిత్తశుద్ధితో పనిచేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో మంద కృష్ణమాదిగ



పిలుపు మేరకు మేము తాండ్ర వినోద్ రావు గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేస్తామని వారు తెలిపారు. అనంతరం నియోజకవర్గం లోని జమలాపురం గ్రామంలో తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రేమిడిచర్ల గ్రామస్తులు వినోద్ రావు కి ఘన స్వాగతం పలికారు. ఇటీవల మరణించిన బూత్ అధ్యక్షుడు ఇత్తడి రమేష్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర చిట్టచివరి గ్రామమైన కొత్తపాలెం లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. సరిహద్దు గ్రామం కాబట్టి గత ప్రభుత్వాల ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వర్ రావు , రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నూతక్కి నర్సింహారావు, రాష్ట్ర ఎస్సి మోర్చా కార్యదర్శి పెరుమాళపల్లి విజయరాజు, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివ రావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వర్ రావు , జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పుప్పాల చంద్రమౌళి గారు, ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వర్ రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ , జాతీయ ప్రధాన కార్యదర్శి మాచర్ల క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.